క్లుప్తంగా

సర్పంచ్ కుటుంబానికి పరామర్శ



సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న గొర్లె కిరణ్‌కుమార్

జి.సిగడాం: మండలంలోని సంతవురిటి సర్పంచ్ వుడారి లక్ష్మణరావు తల్లి రాములమ్మ అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ శనివారం పరామర్శించారు. ఈయనతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల సన్యాసిరావు, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, సర్పంచ్‌లు వడిశ మహేశ్వరరావు, ఇప్పిలి మోహనరావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బూరాడ చిన్నారావు, గణపతిరావు, వాండ్రంగి వెంకటేష్, శంబానాల రంగారావు, పాలకొమ్మ లోకేష్ పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఎచ్చెర్ల మండలంలో శనివారం పలువురిని పరామర్శించారు. తోటపాలెంలో వైఎస్సార్ సీపీ నాయకులు చిరంజీవి అనారోగ్యంలో ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. దోమాంలో అనారోగ్యంతో బాధపడుతున్న సర్పంచ్ బోర సరోజనమ్మ భర్త గన్నయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు కళ్లేపల్లి తిరుపతిరావు, బూరాడ చిన్నారావు, ఉప్పాడ హరిరెడ్డి, బచ్చు మల్లేష్‌రెడ్డి ఉన్నారు.

స్టూడెంట్ కిట్ల పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల: లావేరు మండలం మురపాక జెడ్పీ హైస్కూల్లో శనివారం విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి పెయ్యల లక్ష్మణరావు, ఎంపీటీసీ ప్రతినిధి తేనేల సురేష్‌కుమార్, ఉప సర్పంచ్ వడ్డి సూర్యకుమార్, విద్యాకమిటీ చైర్మన్ తేనెల విద్యాసాగర్, గ్రామపెద్దలు జల్లేపల్లి జనార్దనరావు , మడ్డి కనకయ్య, షేక్ వలిన్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ఆరోగ్యం



ధ్యానంపై శిక్షణ ఇస్తున్న మాస్టర్

శ్రీకాకుళం కల్చరల్: ధ్యానంతో మానసిక ఆనందం, ఆరోగ్యం సొంతమవుతాయని పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీ సీనియర్ మాస్టర్స్ అన్నారు. స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా ఉన్న బాలాజీ కల్యాణ మండపంలో 41 రోజుల పాటు 41మంది టీచర్లచే ఉచిత సామూహిక ధ్యానంపై శిక్షణా కార్యక్రమం శనివారం ప్రారంభమైంది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్యానం చేయాలంటే శ్వాసమీద ధ్యాస ఉండాలన్నారు. కార్యక్రమంలో కోపూరి బిందుమాధవి, బాలాజీరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదకు చక్రాల కుర్చీ వితరణ



కుర్చీ అందిస్తున్న ఏఎస్ఐ రమణమ్మ

శ్రీకాకుళం కల్చరల్: ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ సేవలు విస్తృతం కావాలని రాజాం అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎల్.రమణమ్మ అన్నారు. శనివారం నగరంలోని దమ్మలవీధిలో నిరుపేద చిన్నారి బండి కృష్ణకు చక్రాల కుర్చీ అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నంది ఉమాశంకర్, పెంకి చైతన్యకుమార్, ఇ.పవన్ కుమార్, సామాజిక సేవకులు ఉర్లాం శివతేజ, రాంబాబు, గురమ్మ, దమ్మలవీధి తవుడు పాల్గొన్నారు.

పకడ్బందీగా పింఛన్ల పంపిణీ



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి ప్రసాద్

జి.సిగడాం: పింఛన్ల పంపిణీ పకడ్బందీగా చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి బి.ప్రసాద్ కోరారు. శనివారం జి.సిగడాం ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకన్నబాబు, ఈవోపీఆర్డీ ఎస్.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీనివాసా గోవిందా..!

శ్రీకాకుళం కల్చరల్ :

నగరంలోని ఫాజుల్‌బాగ్‌పేటలో నారాయణ తిరుమల కొండపై వెలసిన వేంకటేశ్వర స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, అష్టోత్తర శతనామాలచే భక్తుల గోత్రనామాలతో పూజలు జరిగాయి. వెంకట రామానుజ సేవాశం ఆధ్వర్యంలో సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణ నిర్వహించారు.

– చిన్నబజారులోని దూదివారి వేంకటేశ్వర స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, అష్టోత్తర శతనామాలు, భక్తుల గోత్రనామాలతో పూజలు జరిగాయి. స్వామికి పూలు, తులసి మాలలతో అలంకరించా.

– మొండేటివీధిలోని వేంకటేశ్వర స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పటాన్ల రామకృష్ణ శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో సుప్రభాతసేవ, పూజలు అనంతరంస్వామివారికి ప్రత్యేకంగా అలంకరణ చేశారు. సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణ జరిగింది.

– కలెక్టర్ బంగ్లా వద్ద కల్యాణ వేంకటేశ్వర స్వామి కమిటీ ఆధ్వర్యంలో నగరవీధులలో హరినామ సంకీర్తనలు ఆలపించారు. అంతకుముందు అర్చకులు వంశీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో సుప్రభాతసేవ, అష్టోత్తరశతనామాలచే భక్తుల గోత్రనామాలతో పూజలు జరిగాయి. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మర్రి యోగేశ్వరరావు, బెహరా నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



నగర సంకీర్తన చేస్తున్న భక్తులు



నారాయణ తిరుమలలో వెంకన్నకు హారతి



చిన్నబజారులో తులసిమాల అలంకరణలో వేంకటేశ్వరుడు



మొండేటివీధిలో వేంకటేశ్వర స్వామి



పాతశ్రీకాకుళంలో కల్యాణ వెంకన్నకు అలంకరణ

ఘనంగా ఉమాజఠలేశ్వరాలయ వార్షికోత్సవం



ఉమాజఠలేశ్వరస్వామికి అలంకరణ



ఉత్సవమూర్తులకు కల్యాణం



సుగంధ ద్రవ్యాలతో 108 కలశాలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని నక్కవీధిలో ఉన్న ఉమాజఠలేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త బి.అశ్వినీకుమార్, అర్చకులు మహేష్ ఆధ్వర్యంలో స్వామికి 108 కలశాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామిని పూలతో అలంకరించారు. సాయంత్రం ఉత్సవమూర్తులను ఒకే వేదికపై ఉంచి అర్చకులు వేదుల విజయభాస్కర శర్మ ఆధ్వర్యంలో సంప్రదాయంగా కల్యాణోత్సవం జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



కేంద్రమంత్రికి వినతిపత్రం అందిస్తున్న ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

శ్రీకాకుళం అర్బన్: ఏపీఎస్ ఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్‌సోరింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పలువురు సిబ్బంది శుక్రవారం రాత్రి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై మంత్రి స్పందిస్తూ తప్పకుండా కార్పొరేషన్‌లో చేర్చమని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్టీసి ఔట్‌సోర్సింగ్ రాష్ట్ర అధ్యక్షుడు టి.ముత్యాలరావు, జిల్లా అధ్యక్షుడు డి.కిరణ్‌కుమార్, జిల్లా ట్రెజరర్ ఆర్ నవీన్‌కుమార్, అనిల్‌కుమార్, కేశవ పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: తమ సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడును కోరారు. కనీస పెన్షన్ రూ.7,500, పీఎఫ్ కమిషనరేట్ ఏర్పాటు చేయాలని, రైల్వేలో రాయితీ కల్పించాలని విన్నవించారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ శర్మ, ఎస్.అప్పారావు, కొర్లాం గణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అష్టాంగ యోగ దీపిక పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పీఎన్ కాలనీకి చెందిన యోగా టీచర్ కరుటూరి నాగలక్ష్మీ రచించిన 'అష్టాంగ యోగ దీపిక' పుస్తకాన్ని ఎమ్మెల్యే గొండు శంకర్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగాసనాల ఆవశ్యకతను వివరిస్తూ చక్కగా పుస్తకాన్ని రచించారని కొనియాడారు. అనంతరం యోగా గురువులను సత్కరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి పప్పల జగన్నాథ రావు, అంధవరపు సంతోష్, పాగిరి సుగుణాకర్, తంగి స్వాతి, పారుపల్లి కిరణ్‌కుమార్, జ్యోతి, నటుకుల మోహన్, కరటూరి మూర్తి, యోగా గురువు రామారావు, నాగేశ్వరరావు, పైడి రాజారావు, కొంక్యాన మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

శ్యామ్‌ప్రసాద్ సేవలు చిరస్మరణీయం



తిరుపతిరావును సత్కరిస్తున్న నాయకులు

శ్రీకాకుళం న్యూకాలనీ : దేశ ఐక్యత కోసం బలిదానం చెందిన మహానుభావుడిగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిరస్థాయిగా నిలిచిపోతారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు కొనియాడారు. శనివారం శ్రీకాకుళంలోని సన్ డిగ్రీ కళాశాలలో దేశభక్తుడు, జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతోత్సవాలను పురస్కరించుకుని ఆయన జీవిత విశేషాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా సెమినార్ నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో తిరుపతిరావు మాట్లాడుతూ ముఖర్జీ జీవిత విశేషాలను వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర సెల్స్ డిపార్ట్‌మెంట్స్ కో–ప్రముఖ్ పైడి వేణుగోపాలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవిబాబ్జీ, సన్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ జయరాం, రమేష్‌నాయుడు, శవ్వాన వేంకటేశ్వరరావు, సీ.హెచ్.దుర్గారావు గాంధీ, పూజారి చల్లయ్య, యువమోర్చా ప్రధాన కార్యదర్శి గుజ్జల రాజు వెంకట్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మదన్ మోహన్, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి బి.రాజేశ్వరి, ఎక్స్ సర్వీసుమెన్ సెల్ జిల్లా కన్వీనర్ మెట్ట మన్మధరావు, లీగల్ సెల్ కన్వీనర్ తిర్లంగి రంగారావు, విజయ్ కుమార్, గురుగుబెల్లి రాజు, సుబ్రహ్మణ్యం, కుమార్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వటవృక్ష పూజలు



పూజలు చేస్తున్న సత్యసాయి భక్తులు

శ్రీకాకుళం కల్చరల్ : జిల్లాలో సత్యసాయి వటవృక్ష(మర్రిచెట్టు) పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు సత్యసాయి సంస్థల జిల్లా అధ్యక్షుడు సూర రామచంద్రరావు తెలిపారు. జిల్లా కేంద్రంలో శనివారం సత్యసాయి భక్తులు వటవృక్ష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1959 జూన్ 29న సత్యసాయి బాబా పుట్టపర్తిలోని యూనివర్సిటీ రోడ్డులో స్వహస్తాలతో తామ్రఫలకం సృష్టించి వటవృక్షాన్ని ప్రతిష్ఠించారని పేర్కొన్నారు. ఇది జ్ఞాన, బోధి వృక్షంగా, సాధువులకు అనుగ్రహాన్ని ప్రసాదించే వృక్షంగా మారిందన్నారు. ఈ చెట్ల వద్ద ఆధ్యాత్మిక పూజలు, హోమాలు నిర్వహించాలని స్వామి చెప్పారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వటవృక్షాల ఇన్‌చార్జి రమణమూర్తి, బోయిన నరసింహమూర్తి, పప్పల నాగేశ్వరరావు, మూర్తి, ఆధ్యాత్మిక సమన్వయకర్త అనాది గుప్తా, అమ్మాయమ్మ, చంద్రమౌళి, రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

జి.సిగడాం: బడిబయట పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఎంఈఓలు అరసాడ రవి, ముల్లు శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు శనివారం జి.సిగడాంలో బడికిపోదాం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడిఈడు పిల్లలంతా పాఠశాలలో ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాము, సిబ్బంది ఉన్నారు.

ఎచ్చెర్ల: బడిబయట పిల్లలను ప్రభుత్వ పాఠశాల ల్లోనే చేర్పించాలని కోరుతూ పలు పాఠశాలల పరిధిలో ర్యాలీలు నిర్వహించారు. అల్లినగరం ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి బడికి పోదాం ర్యాలీ నిర్వహించారు.

మొక్కల పెంపకానికి ప్రాధాన్యం

ఎచ్చెర్ల: ఉపాధి పనుల ద్వారా మొక్కల పెంపకానికి ప్రాధాన్యమివ్వాలని ఏపీఓ శోభాదేవి సిబ్బందికి సూచించారు. స్థానిక ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయం వద్ద శనివారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువుగట్లు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. మొక్కల ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యంపై ఫిర్యాదు

ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురం పంచాయతీ యాతపేటకు చెందిన 30 ఏళ్ల వివాహిత కనిపించటం లేదని భర్త వనుము రమణ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎచ్చెర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలిక అదృశ్యం...

సంతసీతారంపురం గ్రామానికి చెందిన 17 ఏళ్ల అదృశ్యమైనట్లు తల్లి మంగమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నెల 24 నుంచి కుమార్తె కనిపించడం లేదని ఫిర్యాదులో పేర్కొంది. ఎచ్చెర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్షణక్షణం..భయం భయం!



పరిశ్రమలో ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా అగ్నిమాపకాధికారి మోహన్‌రావు

రణస్థలం మండలం పైడిభీమవరం పారిశ్రామికవాడలోని నారువ పంచాయతీలో సరకా లేబరేటరీస్ పరిశ్రమలో శనివారం అగ్నిప్రమాదం సంభవించడంతో కార్మికులు, స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపులోకి తీసుకురావడంతో ఊపిరిపీల్చుకున్నారు. ఘటనా స్థలాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, అధికారులు పరిశీలించారు.

– రణస్థలం



ప్రమాదం జరిగిన స్థలం



సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు



వివరాలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

సాగునీటి కాలువ మరమ్మతులు చేపట్టాలి

ఎచ్చెర్ల క్యాంపస్: నారాయణపురం కుడికాలువ మరమ్మతులు నిర్వహించి సజావుగా సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని పొన్నాడ గ్రామానికి చెందిన స్పందన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పంచిరెడ్డి కృష్ణారావు కోరారు. ఈ మేరకు శనివారం జలవనరుల శాఖ ఎస్ఈ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇబ్రహింబాద్ వరకు మాత్రమే జైకా నిధులతో పనులు చేశారని, అత్యవసరమైన కుశాలపురం నుంచి ఓపీ అగ్రహారం వరకు 12 కిలోమీటర్లు కాలువ పనులు చేయలేదని పేర్కొన్నారు. పిచ్చిమొక్కలు, పూడికలు తొలగింపు వంటి పనులు వెంటనే చేయాలని కోరారు.

అనధికార మోటార్లు తొలగించాలి

ఎచ్చెర్ల క్యాంపస్: పూడివలసలో ప్రభుత్వ చేతిపంపులు, తాగునీటి బోర్లకు అక్రమంగా మోటార్లు పెట్టి ప్రైవేట్ వ్యక్తులు నీటిని వినియోగిస్తున్నారని, వీటిని వెంటనే తొలగించాలని సర్పంచ్ జరుగుళ్ల కృష్ణారావు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. టీడీపీ వర్గీయులు అక్రమంగా మోటార్లు వినియోగిస్తూ, తనపై తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

'ఉపాధి పనులు నిలిపివేయవద్దు'

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): ఉపాధి పనులు నిలిపివేయవద్దని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిర్ల ప్రసాద్, గంగరాపు సింహాచలం కోరారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయ పనులు సీజన్ ప్రారంభమైందని పెత్తందారుల ఒత్తిడితో కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి పని నిలుపుదల చేయడం సరికాదని పేర్కొన్నారు. డ్వామా పీడీ జోక్యం చేసుకొని పనులు నిరాటంకంగా కొనసాగించాలన్నారు. వర్షాలు ముమ్మరంగా పడి పనులు ప్రారంభమైతే ఉపాధి పనులు చేయడానికి అవకాశం లేనప్పుడు మాత్రమే పనులు ఆపాలని కోరారు.

మహాధర్నా రేపు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, మహిళ, దివ్యాంగులు, మైనార్టీల రూల్ ఆఫ్ రిజర్వేషన్ల అమలు కోరుతూ జూలై 1న ఎచ్చెర్లలోని అంబేడ్కర్ యూనివర్సిటీ వద్ద మహాధర్నా చేపడుతున్నట్లు దళిత సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అంబేడ్కర్ వర్సిటీ మాజీ ఉపకులపతి నిమ్మ వెంకటరావు అడ్డగోలు నియామకాలు, అవినీతి అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేయాలని కోరారు. దళిత సంఘ నాయకులంతా అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.